పర్యాటక ప్రాంతాల్లో ముఖ్యమైన ప్రదేశంగా 'డల్హౌసీ'ని పేర్కొంటారు. ఈ ప్రాంతానికి వేసవికాలంలో పర్యటించడానికి కొంతమంది వెళుతుంటారు. కానీ డల్హౌసీ అసలు అందం దర్శించాలంటే, చలికాలంలో ముఖ్యంగా, డిసెంబర్ నెలలో 'డల్హౌసీ' పర్యటిస్తేనే బాగుంటుంది.

కథ్లాంగ్, పోత్రేయ్న్, టెహ్రా, బక్రోటా, బాలున్, శివాలిక్ పర్వతాల నడుమ ఒదిగిన 13 చ.కి.మీ. ప్రాంతం 'డల్హౌసీ'. పర్వతాల నడుమ నుండి వేగంగా ప్రవహించే చీనాబ్, రావి, బియాస్ నదుల ఉరుకుల పరుగులకు ఆలవాలం 'డల్హౌసీ'. డల్హౌసీ ప్రాంతాన్ని పరమశివునికోసం పార్వతి పూలతో అలంకరించినట్టుగా అక్కడకు వచ్చినవారు పేర్కొంటారు. ఇక్కడ అడుగడుగునా పూలతోటలు కనిపిస్తాయి. ఒకవైపు నుంచి మంచు పర్వతాలు, మరోవైపు నుంచి పీర్ పంజాల్ శ్రేణులు కనిపిస్తూ 'డల్హౌసీ'ని సర్వాంగ సుందరంగా పర్యాటకుల ఆనందంకోసం తీర్చిదిద్ది నట్టు తోస్తుంది.







హైదరాబాద్ నుంచి 'డల్హౌసీ' వెళ్లాలంటే ముందు ఢిల్లీ వెళ్లాలి. ఢిల్లీ నుండి జమ్ము వెళ్లే త్రోవలో 'పఠాన్ కోట్' వస్తుంది. పఠాన్ కోట్ నుంచి 80 కి.మీ. దూరంలో నాలుగున్నర గంటల ప్రయాణం తర్వాత డల్హౌసీ చేరతాం. నిజానికి డల్హౌసీ మొత్తం కాలినడకన చూసేయవచ్చు. డల్హౌసీలో దుకాణాలన్నీ 'గాంధీచౌక్' ప్రాంతంలో ఉంటాయి. ఇళ్లన్నీ 'సుభాష్ చౌక్' ప్రాంతంలో ఉంటాయి. మలుపులు తిరిగే ఘాట్ రోడ్డులాంటి డల్హౌసీ దారుల్లో ఇళ్లు, ఒక దాని మీద మరొకటి కట్టినట్టు కనిపిస్తాయి.

చారిత్రకంగా డల్హౌసీకి ప్రత్యేకత ఉంది. ఈ ప్రాంతాన్ని చూడగానే డల్హౌసీకి తన మాతృభూమి గుర్తుకు వచ్చింది. దాంతో 'చంబ' రాజు దగ్గర నుండి

...తరువాయి 25వ పేజీలో

## రాణిగారి హస్తకళా ప్రావీణ్యం...

'సొంతం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయిన నమిత గ్లామర్ గర్ల్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. హైట్ ఆమెకు ప్లస్ పాయింట్ అయింది. తొలి సినిమా హిట్ కాకపోవడంతో తన పేరుని 'భైరవి'గా మార్చుకుని 'జెమిని' చిత్రంలో నటించింది. ఆ సినిమా కూడా విజయం సాధించలేదు. మళ్లీ 'నమిత'గానే కంటిన్యూ అవుతోంది. 'ఒక రాజు - ఒక రాణి', 'నాయకుడు' తదితర చిత్రాలు కూడా ఆడలేదు. తెలుగుతోపాటు తమిళ చిత్రాలలో కూడా నటిస్తున్న నమిత తాజాగా ఇప్పుడు బాలీవుడ్‌లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుంటోంది. కాగా నమిత చేతినిండా చిత్రాలు ఉండటంతో ఆమె బిజి బిజీగా కనిపిస్తోంది. దాంతో ఆమెకు తీరికే దొరకడం లేదు. కొద్దిగా తీరిక దొరికిన సమయంలో వ్యాయామం, మిగతా కార్యక్రమాలను పూర్తి చేసుకుంటోందట. ఆర్ట్, హస్తకళలను కూడా తీరిక సమయంలో నేర్చుకుంటోంది.